2

## PART-A (General Knowledge)

1. గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయుడు/భారతీయురాలు ఎవరు?

(A) మహేశ్ భూపతి (B) లియాండర్ పేస్ (C) సానియా మీర్జా (D) సోందేవ్ దేవ్‌వర్మన్

2. ఒక నిర్దిష్ట భాషలో, MONUMENT ని ONPTODPS గా రాస్తే, BEARని ఆ భాషలో ఎలా రాస్తారు?

(A) ADBQ (B) DECT (C) CDCS (D) DDCQ

3. Dr. M.S. సుబ్బులక్ష్మి ఏ రంగంలో ప్రత్యేక ప్రావీణ్యం కలవారు?

(A) కథక్ (B) భరతనాట్యం (C) వయొలిన్ (D) గాత్ర సంగీతం

4. క్యారెట్ నారింజ రంగులో ఉంటుంది, ఎందుకంటే -

(A) అందులో విటమిన్ D ఉంటుంది (B) దానికి ఎండ సోకదు (C) అందులో బీటా-కెరోటిన్ ఉంటుంది (D) మొక్క మొత్తం నారింజ రంగులో ఉంటుంది

5. మహాత్మా గాంధీని 'జాతి పిత'గా మొట్టమొదట ఎవరు సంబోధించారు?

(A) Dr. అంబేద్కర్ (B) సుభాష్ చంద్ర బోస్ (C) జవహర్‌లాల్ నెహ్రూ (D) రవీంద్రనాథ్ టాగూర్

6. ప్రస్తుత NITI ఆయోగ్ ఎక్స్-అఫిషియో అధ్యక్షుడిగా ఎవరున్నారు?

(A) రాంనాథ్ కోవింద్ (B) నరేంద్ర మోడీ (C) అరుణ్ జైట్లీ (D) ఇవి ఏవి కావు

7. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులుగా రాజ్యసభలో ఎంత మంది సభ్యులు ఉంటారు?

(A) 212 (B) 238 (C) 200 (D) 220

8. ఈ వరుస క్రమాన్ని పూర్తి చేయండి.

ZYX, VUT, (...), NML

(A) PON (B) TRQ (C) RQP (D) QPR

9. కింద ఇచ్చిన సంబంధాన్ని ఏ పదం అత్యుత్తమ రీతిలో పూర్తి చేస్తుంది?

పండు : అరటి :: క్షీరదం : ?

(A) ఆవు (B) చేప (C) పాము (D) పిచ్చుక

10. లోకేష్ తన ఇంటి నుంచి 25 మీటర్లు పడమర వైపుకి నడిచి, ఆ తరువాత ఎడమవైపుకి తిరిగి 20 మీటర్లు నడిచాడు. మళ్ళీ ఎడమ వైపుకి తిరిగి 15 మీటర్లు నడిచి, చిట్టచివరగా ఎడమవైపుకి తిరిగి మరో 20 మీటర్లు నడిచాడు. ఇప్పుడు తన ఇంటి నుంచి లోకేష్ ఎంత దూరంలో ఉన్నాడు?

(A) 10 మీటర్లు (B) 15 మీటర్లు (C) 20 మీటర్లు (D) 25 మీటర్లు

11. ఇచ్చిన వరుస క్రమంలో తప్పు సంఖ్యను గుర్తించండి.

15, 37, 65, 101, 145

(A) 15 (B) 37 (C) 65 (D) 101

12. భారతదేశంలోని ____________ అంతర్జాతీయ విమానాశ్రయం, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం(PPP) నమూనా కింద నిర్మించిన మొట్టమొదటి విమానాశ్రయం.

(A) చండీగఢ్ (B) మొహాలి (C) ఢిల్లీ (D) కొచ్చి

13. 'తీర ప్రాంత నౌకాయాన మరియు దేశీయ జలమార్గ వ్యాపార సదస్సు 2017', 5వ ఎడిషన్‌కు క్రింది వాటిలో ఏ నగరం ఆతిథ్యం చేసింది?

(A) కొచీ (B) చెన్నై (C) ముంబై (D) ఏదీ కాదు

14. ఇందులో ఏది 'శాస్త్రీయ' నృత్య రూపం?

(A) కలరిపయట్టు (B) భాంగ్రా (C) భవాయ్ (D) కథకళి

15. ఫోటోలోని మనిషిని చూపిస్తూ, రీనా ఇలా అంది, "ఇతని తల్లి ఏకైక కుమార్తె నా తల్లి." రీనాకు ఫోటోలో ఉన్న ఆ మనిషితో సంబంధం ఏమిటి?

(A) మేనల్లుడు (B) మేనకోడలు (C) సోదరి (D) మనవరాలు

16. 2017 సెప్టెంబర్‌లో BCCI, __________ పురస్కారం కోసం M.S. ధోని పేరుని సిఫారసు చేసింది.

(A) అర్జున అవార్డు (B) పద్మ శ్రీ (C) పద్మ భూషణ్ (D) భారత రత్న

17. ఇటీవల రాంచీలోని మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేసింది ఎవరు?

(A) వెంకయ్య నాయుడు (B) నరేంద్ర మోడీ (C) ప్రణబ్ ముఖర్జీ (D) రాజ్‌నాథ్ సింగ్

18. P.V. సింధు, 2017 ప్రపంచ బ్యాండ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో __________ పతకం గెలుచుకుంది.

(A) పసిడి (B) రజత (C) కాంస్య (D) ఇవి ఏవి కావు

19. ముఖేష్, సురేశ్ కన్నా పొడవైనవాడు, కానీ రాకేష్ కంటే పొట్టివాడు. రాకేష్, హరీష్ కన్నా పొడవైనవాడు, కానీ అమిత్ కంటే పొట్టివాడు. వీరందరిలో తక్కువ పొడవు ఉన్నవారు ఎవరు?

(A) ముఖేష్ (B) సురేశ్ (C) హరీష్ (D) గుర్తించలేము

20. గుంపుకి చెందని దానిని కనుక్కోండి.

(A) కాకి (B) పిచుక (C) కుక్క (D) పావురం

21. నియామక సమయానికి, భారత ప్రధాన మంత్రి విషయంలో ఈ కింది వాటిలో ఏ వాక్యం సత్యమైనది?

(A) అతను/ఆమె తప్పనిసరిగా పార్లమెంటులోని ఏదో ఒక సభ సభ్యుడిగా/సభ్యురాలిగా ఉండాల్సిన అవసరం లేదు, కానీ కచ్చితంగా ఆరు నెలల లోపు ఏదో ఒక సభ యొక్క సభ్యుడు/సభ్యురాలు అవ్వాలి

(B) అతను/ఆమె కచ్చితంగా రాజ్యసభ సభ్యుడై/సభ్యురాలై ఉండాలి

(C) అతను/ఆమె కచ్చితంగా లోక్‌సభ సభ్యుడై/సభ్యురాలై ఉండాలి

(D) అతను/ఆమె కచ్చితంగా ఒక నెలల లోపు ఏదో ఒక సభ యొక్క సభ్యుడు/సభ్యురాలు అవ్వాలి

22. కింది వాటిలో ఏ విటమిన్ దృఢమైన ఎముకల కోసం క్యాల్షియంతో కలిసి పని చేస్తుంది?

(A) విటమిన్ A (B) విటమిన్ B (C) విటమిన్ C (D) విటమిన్ D

సూచనలు (ప్రశ్న: 23-25) : ఈ కింది సమాచారాన్ని జాగ్రత్తగా చదివి, ఇచ్చిన ప్రశ్నలకి జవాబులు ఇవ్వండి. అరవింద్, భరత్, చంద్రు, దయ, దీనా, అద్విక్ ఒక ఆటను ఆడటానికి షట్కోణకార టేబుల్‌లో ఒక్కొక్కరు ఒక్కో భుజం అనుకుని కూర్చున్నారు. అంటే ఇక్కడ పేర్లు ఇచ్చిన క్రమంలో కూర్చున్నారని కాదు. అరవిందకు సరిగ్గా ఎదురుగా కూర్చున్న అద్విక్, భరత్‌కు కుడివైపున కూర్చున్నాడు. దయ, అర్వింద్ మరియు భరత్‌ల మధ్యలో, చంద్రుకి సరిగ్గా ఎదురుగా కూర్చుంది.

23. భరత్‌కి ఎదురుగా కూర్చున్నది ఎవరు?
(A) చంద్రు (B) అద్విక్ (C) అరవింద్ (D) దీనా

24. కింది జతల నుండి, కూర్చున్న స్థితుల ఆధారంగా గుంపుకి చెందని జత ఏది?
(A) భరత్ మరియు అద్విక్ (B) అరవింద్ మరియు దయ (C) భరత మరియు చంద్రు (D) దీనా మరియు అరవింద్

25. అయితే, ఇప్పుడు అర్వింద్ ఏ ఇద్దరి మధ్యన కూర్చుని ఉన్నాడు?
(A) దయ మరియు దీనా (B) భరత్ మరియు దీనా (C) దీనా మరియు చంద్రు (D) అద్విక్ మరియు దయ

## PART-B (Mathematics)

26. The sale price of 40 articles is equal to the total printed price of 32 articles. Find the rate of discount.
(A) 5% (B) 10% (C) 12% (D) 20%

27. The sum of two numbers is 40 and their difference is 4. Find the ratio of the numbers.
(A) 11 : 9 (B) 11 : 18 (C) 21 : 19 (D) 22 : 9

28. Simplify : $\sqrt{9\times\sqrt{5+\sqrt{121}}}$
(A) 1 (B) 2 (C) 4 (D) 6

29. A boy was asked to multiply a certain number by 50. He multiplied it by 30 and got his answer less than the correct one by 400. Find the number to be multiplied.
(A) 10 (B) 20 (C) 30 (D) 40

30. Charu and Nirmal can do a job in 15 days and 10 days respectively. They began the work together but Charu leaves after some days and Nirmal finishes the remaining job in 5 days. After how many days did Charu leave?
(A) 3 (B) 4 (C) 5 (D) 6

31. Simplify: $\dfrac{\frac{7}{2}\div\frac{5}{2}\times\frac{5}{2}}{\frac{49}{4}}$
(A) $\frac{2}{7}$ (B) $\frac{3}{7}$ (C) $\frac{5}{7}$ (D) $\frac{7}{2}$

32. Find the value of the expression $(2)^3 + 3 \times (2)^2 \times (4) + 3 \times (4)^2 \times (2) + (4)^3$
(A) 27 (B) 64 (C) 216 (D) 512

33. If a car moves from 'A' to 'B' at a speed of 60 km/hr and comes back from 'B' to 'A' at a speed of 40 km/hr, then find its average speed during the journey.
(A) 44 km/hr (B) 48 km/hr (C) 52 km/hr (D) 54 km/hr

34. A sum of ₹ 3800 is lent out in two parts in such a way that the interest on one part at 8% for 5 years is equal to that on another part at $\frac{1}{2}$% for 15 years. Find the sum lent out at 8%.

(A) ₹ 580 (B) ₹ 600 (C) ₹ 620 (D) ₹ 640

35. What percent of 144 is 36?

(A) 16% (B) 20% (C) 24% (D) 25%

36. Babu sold his radio for ₹ 480 and thereby incurred a loss of 20%. Find the cost price of radio.

(A) ₹ 500 (B) ₹ 540 (C) ₹ 580 (D) ₹ 600

37. Of the three numbers, second is twice the first and is also thrice the third. If the average of the three numbers is 44, then find the largest number.

(A) 64 (B) 68 (C) 72 (D) 76

38. Evaluate: $\frac{0.04\times0.04\times0.04+0.03\times0.03\times0.03}{0.04\times0.04-0.04\times0.03+0.03\times0.03}$

(A) 0.05 (B) 0.06 (C) 0.07 (D) 0.08

39. Find the least number which when increased by 5 is divisible by each one of the numbers 24, 32, 36 and 54.

(A) 427 (B) 859 (C) 869 (D) 920

40. A man bought 80 kg of salt for ₹ 88 and was obliged to sell it at a loss of as much money he received for 20 kg. At what price did he sell the salt?

(A) 75 paisa/kg (B) 80 paisa/kg (C) 88 paisa/kg (D) 90 paisa/kg

41. What amount of money is divided between Nethran, Mridula and Miruna, if Mridula and Miruna together get ₹ 100, and Nethran gets twice as much as Mridula while Miruna with Nethran gets ₹ 150?

(A) ₹ 80 (B) ₹ 200 (C) ₹ 210 (D) ₹ 240

42. A number when divided by 602 leaves a remainder 36. What remainder would be obtained by dividing the same number by 14?

(A) 6 (B) 8 (C) 10 (D) 12

43. If $\sqrt{1+\frac{55}{729}}=1+\frac{x}{27}$, then find the value of 'x'.

(A) 1 (B) 3 (C) 5 (D) 7

44. A certain number of men completed a piece of work in 60 days. If there were 8 more men, the work could be finished in 10 days less. How many men were originally there?

(A) 32 (B) 36 (C) 40 (D) 50

45. The ratio of number of boys and girls in a school is 4 : 3. If there are 480 boys in the school, then find the number of girls in the school.

(A) 360 (B) 375 (C) 380 (D) 400

46. 125% of 260 + y% of 700 = 500. Find the value of 'y'.

(A) 25 (B) 32 (C) 46 (D) 56

47. The length of a train and that of a platform are equal. If with a speed of 90 km/hr the train crosses the platform in one minute, then find the length of the train in metres.

(A) 575 (B) 650 (C) 750 (D) 800

48. Reshma and Monisha invested in a business. They earned some profit which they divided in the ratio of 2 : 3 respectively. If Reshma invested ₹ 40000, then find the amount invested by Monisha.

(A) ₹ 45000  (B) ₹ 50000  (C) ₹ 60000  (D) ₹ 80000

49. At Simple Interest, a sum of money is doubled in 20 years. What is the rate of interest?

(A) 2%  (B) 4%  (C) 5%  (D) 10%

50. The HCF and LCM of the two numbers are 84 and 21 respectively. If the ratio of the numbers is 1 : 4, then find the larger of two numbers.

(A) 12  (B) 48  (C) 84  (D) 108

## PART-B (Mathematics)

26. 40 వస్తువుల అమ్మకం ధర, 32 వస్తువుల ముద్రిత ధరకి సమానం. ఇప్పుడు, డిస్కౌంట్ శాతం ఎంతో కనుక్కోండి.

(A) 5%  (B) 10%  (C) 12%  (D) 20%

27. రెండు సంఖ్యల మొత్తం 40, తేడా 4. ఈ సంఖ్యల నిష్పత్తిని కనుక్కోండి.

(A) 11 : 9  (B) 11 : 18  (C) 21 : 19  (D) 22 : 9

28. సూక్ష్మీకరించండి: $\sqrt{9\times\sqrt{5+\sqrt{121}}}$

(A) 1  (B) 2  (C) 4  (D) 6

29. ఒకానొక సంఖ్యని 50తో గుణించమని ఒక అబ్బాయిని అడిగారు. కానీ అతను దాన్ని 30తో గుణించాడు. ఇలా వచ్చిన జవాబు, సరైన జవాబు కన్నా 400 తక్కువగా ఉంది. అయితే, గుణించమని అడిగిన సంఖ్య ఏది?

(A) 10  (B) 20  (C) 30  (D) 40

30. చారూ ఒక పనిని 15 రోజుల్లో పూర్తి చేయగలడు, అదే పనిని నిర్మల్ 10 రోజుల్లో పూర్తి చేయగలడు. వీరిద్దరూ కలిసి పని మొదలుపెట్టారు కానీ, చారూ కొద్ది రోజుల తరువాత పనిని వదిలేసి వెళ్ళాడు. నిర్మల్ మిగిలిన పనిని 5 రోజుల్లో పూర్తి చేసాడు. అయితే, చారూ ఎన్ని రోజుల తరువాత వదిలి వెళ్ళినట్లు?

(A) 3  (B) 4  (C) 5  (D) 6

31. సూక్ష్మీకరించండి: $\dfrac{\frac{7}{2}\div\frac{5}{2}\times\frac{5}{2}}{\frac{49}{4}}$

(A) $\frac{2}{7}$  (B) $\frac{3}{7}$  (C) $\frac{5}{7}$  (D) $\frac{7}{2}$

32. $(2)^3 + 3 \times (2)^2 \times (4) + 3 \times (4)^2 \times (2) + (4)^3$ అనే సమీకరణపు విలువ కనుక్కోండి.

(A) 27  (B) 64  (C) 216  (D) 512

33. ఒక కారు 'A' నుండి 'B' కి గంటకి 60 కిలోమీటర్ల వేగంతో వెళ్ళింది, 'B' నుండి 'A'కి గంటకి 40 కిలోమీటర్ల వేగంతో తిరిగి వచ్చింది. అయితే, మొత్తం ప్రయాణపు సగటు వేగం ఎంత?

(A) 44 కిలోమీటరు / గంట (B) 48 కిలోమీటరు / గంట (C) 52 కిలోమీటరు / గంట (D) 54 కిలోమీటరు / గంట

34. ₹ 3800 మొత్తాన్ని రెండు భాగాల్లో అప్పుగా ఎలా ఇచ్చారంటే, మొదటి భాగంపై 5 ఏళ్ళకు గాను 8% తో వచ్చే వడ్డీ, మరో భాగంపై 15 ఏళ్ళకు గాను $\frac{1}{2}$% తో వచ్చే వడ్డీకి సమానమయ్యేలా ఇచ్చారు. అయితే, 8% వద్ద ఇచ్చిన భాగపు విలువ ఎంత?

(A) ₹ 580 (B) ₹ 600 (C) ₹ 620 (D) ₹ 640

35. 144లో 36 ఎంత శాతం?

(A) 16% (B) 20% (C) 24% (D) 25%

36. బాబు తన రేడియోను ₹ 480కి అమ్మగా, అతనికి 20% నష్టం వచ్చింది. అయితే, రేడియో అసలు ధర ఎంత?

(A) ₹ 500 (B) ₹ 540 (C) ₹ 580 (D) ₹ 600

37. మూడు సంఖ్యల ఒక గుంపులో, రెండవ సంఖ్య, మొదటి సంఖ్య కన్నా రెండు రెట్లు పెద్దది, అలాగే మూడవ సంఖ్య కన్నా మూడు రెట్లు పెద్దది. ఈ మూడు సంఖ్యల సగటు 44 అయితే, అప్పుడు అతి పెద్ద సంఖ్యను కనుక్కోండి.

(A) 64 (B) 68 (C) 72 (D) 76

38. మూల్యంకనం చేయండి: $\frac{0.04\times0.04\times0.04+0.03\times0.03\times0.03}{0.04\times0.04-0.04\times0.03+0.03\times0.03}$

(A) 0.05 (B) 0.06 (C) 0.07 (D) 0.08

39. 5 ని కలిపినప్పుడు, 24, 32, 36 మరియు 54లచే నిశ్శేషంగా భాగించబడే కనిష్ట సంఖ్యను కనుక్కోండి.

(A) 427 (B) 859 (C) 869 (D) 920

40. 80 కిలోల ఉప్పుని ఒక మనిషి ₹ 88కి కొన్నాడు. అయితే అతను దాన్ని, 20 కిలోలు ఎంత విలువ చేస్తుందో అంత నష్టానికి అమ్మాల్సి వచ్చింది. ఇంతకీ అతను ఉప్పుని ఏ ధరకి అమ్మాడు?

(A) 75 పైస/కిలోల (B) 80 పైస/కిలోల (C) 88 పైస/కిలోల (D) 90 పైస/కిలోల

41. మృదుల, మిరుణలకు కలిపి ₹ 100 ఇచ్చి, నేత్రస్‌కు మృదుల కన్నా రెండు రెట్లు డబ్బులు ఇచ్చి, మిరుణ, నేత్రస్‌లకు కలిపి ₹ 150 ఇస్తే, ఈ ముగ్గురి మధ్య పంచిన మొత్తం డబ్బులు ఎంత?

(A) ₹ 80 (B) ₹ 200 (C) ₹ 210 (D) ₹ 240

42. ఒక సంఖ్యను 602 చే భాగించినప్పుడు, 36 శేషం వచ్చింది. అదే సంఖ్యను 14చే భాగించినప్పుడు, శేషం విలువ ఎంత?

(A) 6 (B) 8 (C) 10 (D) 12

43. $\sqrt{1+\frac{55}{729}}=1+\frac{x}{27}$ అయితే, 'x' విలువని కనుక్కోండి.

(A) 1 (B) 3 (C) 5 (D) 7

44. ఒక పనిని కొంత మంది మనుషులు 60 రోజులలో పూర్తి చేసారు. వీరికి అదనంగా మరో 8 మంది పని చేసుంటే, పని, 10 రోజుల ముందే పూర్తయ్యేది. అయితే, వాస్తవానికి ఎంత మంది పని చేసారు?

(A) 32 (B) 36 (C) 40 (D) 50

45. ఒక స్కూలులో అబ్బాయిలు, అమ్మాయిల నిష్పత్తి 4 : 3 గా ఉంది. స్కూలులో 480 అబ్బాయిలు ఉంటే, అమ్మాయిల సంఖ్య ఎంత?

(A) 360 (B) 375 (C) 380 (D) 400

46. 125%(260) + y%(700) = 500. 'y' విలువను కనుక్కోండి.

(A) 25 (B) 32 (C) 46 (D) 56

47. రైలు పొడవు, ప్లాట్‌ఫామ్ పొడవు సమానంగా ఉన్నాయి. రైలు, గంటకి 90 కిలోమీటర్ల వేగంతో ప్లాట్‌ఫామ్‌ని ఒక నిమిషంలో పూర్తిగా దాటితే, అప్పుడు రైలు పొడవు మీటర్లలో ఎంత?

(A) 575 (B) 650 (C) 750 (D) 800

48. రేష్మ, మోనీషా ఒక వ్యాపారంలో పెట్టుబడి పెట్టారు. వాళ్ళు కొంత లాభాన్ని సంపాదించి, దాన్ని వరుసగా 2 : 3 నిష్పత్తిలో పంచుకున్నారు. రేష్మ పెట్టుబడి ₹ 40000 అయితే, మోనీషా పెట్టుబడి ఎంతో కనుక్కోండి.

(A) ₹ 45000 (B) ₹ 50000 (C) ₹ 60000 (D) ₹ 80000

49. సాధారణ వడ్డీతో లెక్కిస్తే, ఒక మొత్తం 20 సంవత్సరాలలో రెండింతలవుతుంది. అప్పుడు, వడ్డీ రేటు ఎంత?

(A) 2% (B) 4% (C) 5% (D) 10%

50. రెండు సంఖ్యల HCF(గసాభా) మరియు LCM(కసాగు)లు వరుసగా 84, 21గా ఉన్నాయి. ఆ సంఖ్యల నిష్పత్తి 1 : 4 అయితే, ఆ రెండు సంఖ్యల్లో పెద్ద సంఖ్యను కనుక్కోండి.

(A) 12 (B) 48 (C) 84 (D) 108

## PART-C (i) (English)

51. Choose the correct antonym of the given word from the options given below.

**BRIGHT**

(A) Delightful (B) Brilliant (C) Dull (D) Illuminated

52. Choose the correct alternative which will improve the part of the sentence given in quotes.

This box is 'too heavy for carry'.

(A) Too heavy carrying (B) Too heavy to carry (C) So heavy carrying (D) No improvement

53. Choose the MISSPELT word.

(A) Buisness (B) Calendar (C) Committee (D) Forward

54. Choose the correct tense from the given options to complete the sentence.

Most of the trains usually ________ late.

(A) Come (B) Are come (C) Has come (D) Will be come

55. In the following question, the given sentence has four portions marked P, Q, R and S. Rearrange it in the proper sequence in order to make a meaningful sentence.
Going to (P) / on Wednesday (Q) / write the exam (R) / Santhosh is (S)
(A) PRSQ (B) QPRS (C) RPQS (D) SPRQ

56. Choose from the four options, the word that best substitutes the given phrase.
"A name used instead of one's real name"
(A) Synonym (B) Antonym (C) First name (D) Pseudonym

57. Which of the following sentences is correct?
(A) The house has built by my father (B) The house have built by my father (C) The house was built by my father (D) The house was build by my father

58. Choose the correct word/phrase to complete the following sentence.
I________ you are right.
(A) Am thought (B) Will thinking (C) Would thought (D) Think

59. Choose the correct synonym of the given word from the options given below.
CALM
(A) Nervous (B) Violent (C) Rough (D) Silent

60. Choose the correct synonym of the given word from the options given below.
CRUSH
(A) Build (B) Smash (C) Praise (D) Surrender

61. Complete the proverb.
A picture is worth a thousand ________.
(A) Words (B) Definitions (C) Ideas (D) Lights

62. Choose the alternative which best expresses the meaning of the idiom/phrase given below.
"Beat about the bush"
(A) To talk something for a long time without coming to the main point (B) Beat the bushes in order to dislodge birds (C) Get excited (D) Trim the bush

63. Choose from the four options, the word that best substitutes the given phrase.
"A regular payment made by the Government to a retired employee"
(A) Pension (B) Salary (C) Gratuity (D) Settlement

64. Choose the correct verb from the given options to complete the sentence.
The newspaper ________ on the table.
(A) Are lying (B) Have lie (C) Have been lying (D) Is lying

65. Choose the correct preposition from the given options to complete the sentence.
Are you willing ________ accept my offer?
(A) For (B) In (C) To (D) By

66. Choose the appropriate option to complete the sentence.
After the election, ________ into a new stage.
(A) The entering nation (B) To enter the nation (C) The nation will enter (D) The nation to entering

67. Use the appropriate article to complete the sentence given below.
Let us play ________ chess.
(A) The (B) A (C) An (D) No article

68. Choose the correct alternative which will improve the part of the sentence given in quotes.
The match 'cancelling' because of rain.
(A) Is cancel (B) Has cancelled (C) Was cancelled (D) No improvement

69. Identify the CORRECTLY spelt word.
(A) Pistal (B) Rocket (C) Misile (D) Rifel

70. Choose the correct antonym of the given word from the options given below.
WEALTHY
(A) Poor (B) Rich (C) Well-off (D) Prosperous

Directions (Q.No. 71-75): Read the following passage carefully and answer the questions given below.

One beautiful spring morning, a merchant loaded his donkey with bags of salt to go to the market, in order to sell the salt. The merchant and his donkey were walking along together. They had not walked far when they reached a river on the way. Unfortunately, the donkey slipped and fell into the river. As it scrambled up the bank of the river, it noticed that the bags of salt loaded on his back had become lighter. There was nothing the merchant could do except return home, where he loaded his donkey with more bags of salt. As they reached the slippery river bank again, the donkey fell into the river, this time deliberately. Thus, the salt was wasted again.

By now the merchant knew the donkey's trick. He wanted to teach the animal a lesson. As he returned home the second time with the donkey, the merchant loaded bags of cotton on its back. The duo set out on their trip to the market a third time. On reaching the river, the donkey very cleverly fell into the water again. But now, instead of the load becoming lighter, it became heavier. The merchant laughed at the donkey and said, "You, foolish donkey, your trick has been discovered. You should know that you cannot fool anyone too many times."

71. When the donkey fell into the river with salt, the load on his back became ________.
(A) Bulky (B) Heavier (C) Lighter (D) Big

72. Which of the following item was loaded on the donkey?
(A) Salt (B) Paddy (C) Wheat (D) Rice

73. How many times did the donkey fall into the river?
(A) 2 (B) 3 (C) 4 (D) 5

74. Why did the donkey fall into the river?
(A) The donkey's legs were paining (B) The riverbank was slippery (C) The donkey wanted to drink water (D) None of these

75. Why did the merchant load bags of cotton on the donkey's back?
(A) He had no other things to take to the market (B) He wanted to teach the donkey a lesson (C) He wanted to make profit out of it (D) None of these

## PART-C (ii) (Telugu)

76. "ఒక హల్లు అనేక మార్లు రావడం" అలంకారం గుర్తించండి -
(A) ఉపమాలంకారం (B) వృత్యనుప్రాస (C) అంత్యను ప్రాసాలంకారం (D) లాటానుప్రాస అలంకారం

77. క్రింది వానిలో అశుద్ధ వాక్యము -
(A) రాముడు దేవుడు (B) పండు చాలా బావుంది (C) సంజయ్ బాగా చదువుతాడు (D) పువ్వులు బాగా విచ్చినాయి

78. 'పుణ్యావాసము' ఏ సంధినామం?

(A) గుణ సంధి (B) సవర్ణదీర్ఘ సంధి (C) అత్వ సంధి (D) ఉకార సంధి

79. 'వాడు చదువుచున్నాడు' అను వాక్యం ఏ పురుషలో ఉంది?

(A) మధ్యమ పురుష (B) ఉత్తమ పురుష (C) ప్రథమ పురుష (D) ఏదీ కాదు

80. పెద్దల మాట చద్దిమూట. ఈ వాక్యం -

(A) సామెత (B) జాతీయం (C) లోకోక్తి (D) మంచిమాట

81. రాణి పాట పాడింది, రాణి నృత్యం చేసింది. ఈ వ్యాక్యాలు సంక్లిష్ట వాక్యంగా మార్చితే -

(A) రాణి పాట పాడి, నృత్యం చేసింది (B) రాణి పాట పాడి, నృత్యం చేయలేదు (C) రాణి పాట పాడి రాణి నృత్యం చేసింది (D) రాని పాటపాడి నాకే నృత్యం చేసింది

82. రామాలయంలో పూజారి పూజ చేస్తాడు.

(A) అశుద్ధ వాక్యం (B) శుద్ధ వాక్యం (C) పరోక్ష వాక్యం (D) కర్తరీ వాక్యం

83. ' కబంధ హస్తాలు' అను పదం -

(A) సామెత (B) లోకోక్తి (C) జాతీయం (D) ఏదీ కాదు

84. 'ఉషోదయం' ఏ సంధినామం?

(A) గుణసంధి (B) ఇకార సంధి (C) సవర్ణ దీర్ఘ సంధి (D) ఏదీ కాదు

85. 'పున్నామ నరకం' అను పదం -

(A) లోకోక్తి (B) జాతీయం (C) సామెత (D) ఏదీ కాదు

86. నిఖిల్ బాలుడు, ఏ వాక్యం?

(A) సంయుక్త వాక్యం (B) సంశ్లిష్ట వాక్యం (C) శుద్ధ వాక్యం (D) అశుద్ధ వాక్యం

87. 'నిరాడంబరము' ఏ సంధినామం?

(A) అత్వ సంధి (B) విసర్గ సంధి (C) సవర్ణదీర్ఘ సంధి (D) ఏదీ కాదు

88. 'నేను వచ్చాను' అను వాక్యం ఏ పురుషలో ఉంది?

(A) ఉత్తమ పురుష (B) ప్రథమ పురుష (C) మధ్యమ పురుష (D) ఏదీ కాదు

89. నాయనమ్మకు జ్వరం వచ్చింది. నాయనమ్మ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ వ్యాక్యాలు సంక్లిష్ట వాక్యంగా మార్చితే -

(A) నాయనమ్మకు జ్వరం వస్తే, హాస్పటల్‌లో చేర్పించారు (B) నాయనమ్మకు జ్వరం వచ్చింది కాని హాస్పిటల్‌లో చేర్పించారు (C) నాయనమ్మకు జ్వరం వచ్చి, హాస్పటల్‌లో చేర్పించారు (D) ఏదీ కాదు

90. 'ఉన్నస్థితిని మించి వర్ణించునది'

(A) స్వభావోక్తి (B) అతిశయోక్తి (C) ఉపమాలంకారం (D) ఉత్ప్రేక్షాలంకారం

91. రైలు వచ్చింది. రమ రాలేదు. ఈ వ్యాక్యాలు సంయుక్త వాక్యంగా మార్చితే -

(A) రైలు వచ్చి రమ రాలేదు (B) రైలు రాలేదు కాని రమ వచ్చింది (C) రైలు వచ్చింది కాని రమ రాలేదు (D) ఏదీ కాదు

92. 'కమలాక్షునర్చించు కరములు కరములు'

(A) వృత్యానుప్రాస (B) ఛేకానుప్రాస (C) లాటానుప్రాస (D) ఏదీకాదు

93. మా అమ్మ బాగా వంట చేస్తుంది, ఏ వాక్యం?

(A) అశుద్ధ వాక్యము (B) శుద్ధ వాక్యము (C) సంశ్లిష్ట వాక్యం (D) ఏదీ కాదు

94. 'నేను చదువుతున్నాను'. ఈ వాక్యాన్ని మధ్యమ పురుషలోకి మారిస్తే -

(A) మీరు చదువుతున్నారు (B) నీవు చదువుతున్నావు (C) వారు చదువుతున్నారు (D) ఏదీ కాదు

95. నీవు మధురంగా వంట చేస్తావు.

(A) శుద్ధ వాక్యం (B) పరోక్ష వాక్యం (C) అశుద్ధ వాక్యం (D) ఏదీ కాదు

సూచనలు(ప్రశ్న: 96-100): ఈ కింది సమాచారాన్ని జాగ్రత్తగా చదవి, ఇచ్చిన ప్రశ్నలకి జవాబులు ఇవ్వండి.
రమణీయ భావాలతో కమనీయ కవితలు రచించిన కవి శిఖామణి ఆచ్చి వేంకటాచార్యులు. కరీంనగర్ జిల్లా, ముస్తాబాదు మండలం, ఆవునూరు గ్రామంలో జన్మించాడు. ఆండాళ్ బుర్రకథ, రాగమాల, మా ఊరు ఈయన రచనలు. పండిత వంశంలో జన్మించిన ఈయన రాసిన పాటలు, హారతలు, పద్యాలు ఇప్పటికీ నాల్కలపై నాట్యమాడుతూనే ఉన్నాయి.

96. రమణీయ భావాలతో రచించిన కవి -

(A) శిఖామణి (B) ఆచ్చి వేంకట్ (C) పండిత్ (D) ఆచ్చి వేంకటాచార్యులు

97. ఆచ్చి వేంకటాచార్యులు జన్మించిన గ్రామం -

(A) కరీంనగర్ (B) ముస్తాబాద్ (C) ఆవునూరు (D) ఏదీకాదు

98. రమణీయ భావాలతో రచించినది -

(A) రచనలు (B) కథలు (C) కవితలు (D) వచనాలు

99. పై పేరా ఎవరి గురించి తెలిపింది?

(A) పండిత్ (B) ఆండాళ్ (C) రచనలు (D) ఆచ్చి వేంకటాచార్యులు

100. ఆచ్చి వేంకటాచార్యులు రచించిన బుర్రకథ పేరు -

(A) ఆండాళ్ (B) రాగమాల (C) మా ఊరు (D) పద్యం